www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
10 అక్టోబర్ 2023

విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## నిఘా నేత్రాల నీడలో కాలనీలు

- సీసీ కెమెరాల ద్వారా నేరాలు కంట్రోల్
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

7



## మిషన్ భగీరథతో

ఇంటింటికీ స్వచ్ఛ జలాలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 6 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల రెండు భారీ రిజర్వాయర్ల ప్రారంభం

4



## ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేదా..?

- ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేదా..?
- స్పందించని బిఎస్ఎన్ఎల్ అధికారులు
- స్థానికుల నిలదీత..!

6



## కాంగ్రెస్ మాట ఇస్తే నిలబెట్టుకుంటుంది

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్
- గడప గడప కు రఘన్న కార్యక్రమం లో ఆరు సంక్షేమ పథకాల ప్రచారం



# ఆమె పైనే అందరి దృష్టి

**కీలకం కానున్న అతివల ఓట్లు**

అతివలే కేంద్రంగా పథకాలు మేనిఫెస్టోల రూపకల్పన

**షాద్ నగర్,విశాలభారతి:** రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలకంగా మారనున్నారు. తెలంగాణలో సింహభాగం జిల్లాలు, నియోజకవర్గాల్లో మహిళ ఓటర్లే అధికసంఖ్యలో ఉన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన తుది జాబితాలో 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 76నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్ల అధిక సంఖ్యలో ఉన్నారు. దీంతో ప్రధాన పార్టీలన్నీ వారిని ఆకట్టుకునే పనిలో వున్నాయి. ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటమిలో వారే నిర్ణయాత్మక శక్తి కానున్నారు. వారి ఓట్లు కీలకం కానున్నవి.వచ్చే నెలలోనే ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో

..మిగతా 2 లో

## గోపనపల్లి తండాలో ఓటర్లకు పంచేందుకు సిద్ధం చేసిన రైస్ కుక్కర్ల స్వాధీనం



- ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు రైస్ కుక్కర్ లు
- స్థానిక కాంగ్రెస్ నాయకులు రాములు నాయక్, నరసింహాల అరెస్ట్
- కాంగ్రెస్ నాయకుడు రఘునాథ్ యాదవ్ కుక్కర్లుగా గుర్తింపు
- కుక్కర్లపై రఘునా యాదవ్ ఫోటోతో ముదిరించిన బాక్సులు

**శేరిలింగంపల్లి-విశాల భారతి:** ఎన్నికలు దగ్గర పడటంతో నోటిఫికేషన్ వెలువడడమే తరువాయిగా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నాయకులు సిద్ధమయ్యారు.ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నాయకులు కొత్త పుంతలు తొక్కుతున్నారు.గచ్చిబౌలి పరిధిలోని గోపన్ పల్లిలో ఓటర్లకు పంచేందుకు సిద్ధం చేసి పెట్టుకున్న రైస్ కుక్కర్లను పోలీసులు

..మిగతా 2 లో

## అన్ని వర్గాలకు న్యాయం చేసే ఏకైక సీఎం కేసీఆర్

- ఈహెచ్ఎస్‌పై జీవో విడుదల చేసినందుకు.. కృతజ్ఞతలు
- టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్



**విశాల భారతి, సిటీ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య భద్రతా పథకం (ఈహెచ్ఎస్) పై ప్రభుత్వం జీవో విడుదల చేసినందుకు సోమవారం హైదరాబాద్‌టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం హుసేనీ(ముజీబ్) సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అటు రైతులు ఇటు ప్రభుత్వం, ఉద్యోగులు, సామాన్యులు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకునే మనసున్న సీఎం కేసీఆర్‌అన్నారు. తెలంగాణ ఉద్యోగులు, పెన్షనర్ల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. యూనివర్సిటీ , లైబ్రరీ ఉద్యోగులకు, అగ్రికల్చర్ మార్కెటింగ్ ఉద్యోగులకు కూడా ఆరోగ్య పథకం( ఈహెచ్ఎస్) అమలు చేయాలని, ప్రత్యేకంగా సీఎం కేసీఆర్, హెల్త్‌మినిస్టర్‌హరీశ్ రావును ఎస్ఎం హుసేనీ కోరారు.



## ఆధ్యాత్మిక కేంద్రాలకు మహర్దశ

- రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ
- రూ. 50 కోట్లతో జహంగీర్ పీర్ దర్గాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
- రూ. 5 కోట్లతో గిరిజన గురుకుల పాఠశాలను ప్రారంభించిన మంత్రి.

**షాద్ నగర్,విశాలభారతి:** ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాధాన్యమిస్తున్నారని,ఎన్ని కోట్ల నిధులైనా వెచ్చించి అభివృద్ధి పనులు చేపడతారని తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు.సోమవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో కొత్తూరు మండలం హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో 50 కోట్ల రూపాయల ప్రభుత్వనిధులతో అభివృద్ధి కార్యక్రమా

..మిగతా 2 లో

# ఆమె పైనే అందరి దృష్టి

- కీలకం కానున్న అతివల ఓట్లు.
- అతివలే కేంద్రంగా పథకాలు మేనిఫెస్టోల రూపకల్పన.

**షాద్ నగర్,విశాలభారతి:** రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలకంగా మారనున్నారు. తెలంగాణలో సింహభాగం జిల్లాలు, నియోజకవర్గాల్లో మహిళ ఓటర్లే అధికసంఖ్యలో ఉన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన తుది జాబితాలో 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 76నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్ల అధిక సంఖ్యలో ఉన్నారు. దీంతో ప్రధాన పార్టీలన్నీ వారిని ఆకట్టుకునే పనిలో వున్నాయి. ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటమిలో వారే నిర్ణయాత్మక శక్తి కానున్నారు. వారి ఓట్లు కీలకం కానున్నవి. వచ్చే నెలలోనే ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు, పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు ఇప్పటికే ఓటర్ల జాబితాను తీసుకుని మహిళలను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను శాసించే శక్తి మహిళలకే ఉందని ప్రధాన రాజకీయ పార్టీలు గుర్తించాయి. వారు ఎటువైపు మొగ్గు చూపితే అటే విజయం వరించే అవకాశం ఉంటుందని పార్టీలు భావిస్తున్నాయి. ఇంట్లో ఓట్లను కూడా మహిళలు ప్రభావితం చేసే అవకాశం ఉండటంతో.. గెలుపు, ఓటములు నిర్ణయించేది మహిళలే అనే చర్చ సాగుతున్నది. మహిళా ఓటర్లను ఆకట్టుకునేలా పథకాలు ఉంటే నమ్మకంగా ఓట్లు వేస్తారని భావిస్తున్న ప్రధాన పార్టీలు మహిళలను ఆకట్టుకునేందుకు పలు విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నాయి.

**కాంగ్రెస్ ముందే ప్రకటన**

కర్ణాటకలో మహిళా పథకాలు విజయం అందించడంతో తెలంగాణలోనూ అవే తరహా పథకాలు తెస్తామంటూ కాంగ్రెస్ ఇటీవల హామీలు ఇచ్చింది.తుక్కుగూడలో జరిగిన విజయభేరీ సభా వేదికగా తమకు అధికారం ఇస్తే ఆరు గ్యారెంటీ హామీలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అందులో మహిళలకు పెద్దపీట వేసింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఆర్థిక సహాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి హామీలను ఇచ్చింది. అంతేకాకుండా చేయూత పథకంలో భాగంగా వితంతువులు, ఒంటరి మహిళలకు నెలకు రూ. 4 పింఛన్ ఇస్తామని చెప్పింది.

**కేంద్రం స్థాయిలో బీజేపీ.**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఒక పద్ధతి ప్రకారం మహిళలను తనవైపు తిప్పుకొనేందుకు పథకాలను ప్రకటిస్తూ వస్తున్నది. గతంలో భారీ స్థాయిలో గ్యాస్ ధరలు పెంచుతూ పోయారు. ఇప్పుడు పరిస్థితులు తారుమారయ్యే ప్రమాదం ఉన్నదన్న ఆందోళనతో ధర తగ్గిస్తూ వచ్చారన్న అభిప్రాయాలు ఉన్నాయి. దీన్ని చూపుతూ కూడా ఓట్లు దండుకోవచ్చనేది ఆ పార్టీ అభిప్రాయంగా చెబుతున్నారు. ఈక్రమంలోనే కొత్తగా భారీ సంఖ్యలో ఉజ్వల కనెక్షన్లు కూడా ఇస్తున్నారు.

**టికెట్ల కేటాయింపులోనూ..**

ఈసారి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు హోరాహోరీగా జరగనున్నాయనే అభిప్రాయాలను వివిధ సర్వేలు వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో 80పైగా నియోజకవర్గాల్లో ప్రధాన పోటీ బీఆర్ఎస్,కాంగ్రెస్ మధ్యే ఉండనున్నది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలతో కాంగ్రెస్ శ్రేణులు ప్రజల్లోకి వెళ్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు తగిన ప్రాధాన్యం దక్కలేదు. దీన్ని ఎన్నోసార్లు కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. బీఆర్ఎస్ ప్రకటించిన జాబితాలోనూ ఏడుగురు మహిళా అభ్యర్థులకే అవకాశం దక్కింది. మెదక్, ఆలేరు, ఇల్లందు, మహేశ్వరం సిట్టింగ్ ఎమ్మెల్యేలతో పాటు కంటోన్మెంట్, ములుగు, అసిఫాబాద్ స్థానాల్లో మహిళలకు ఛాన్స్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కూడా మహిళలకే పెద్దపీట వేసే అవకాశం ఉన్నది. బీజేపీ మహిళా ఓటర్లను ఆకట్టుకోవడానికి మహిళా రిజర్వేషన్ల అంశాన్ని అప్పుడే ప్రచారంలో పెట్టింది. దానికి అనుగుణంగా వారి జాబితాలో తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల జాబితా దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులను ప్రకటించవచ్చని చెబుతున్నారు.

**అదనపు హామీలతో బీఆర్ఎస్**

**అధికార బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ఇప్పటికే మహిళల కోసం రాష్ట్రంలో అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, న్యూట్రిషన్ కిట్, కెసిఆర్ కిట్, ఆరోగ్య మహిళ, అమ్మఒడి వాహనాలు, వి హబ్, ఒంటరి మహిళలకు పెన్షన్ వంటి పథకాలను బిఆర్ఎస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో సగభాగం మహిళా ఓటర్లు నేపథ్యంలో ఈసారి ప్రకటించే బిఆర్ఎస్ మేనిఫెస్టోలో మహిళలకు శుభవార్త వినిపిస్తామని ఇప్పటికే మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు.**

# గోపనపల్లి తండాలో ఓటర్లకు పంచేందుకు సిద్ధం చేసిన రైస్ కుక్కర్ల స్వాధీనం



- ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు రైస్ కుక్కర్ లు
- స్థానిక కాంగ్రెస్ నాయకులు రాములు నాయక్, నరసింహాల అరెస్ట్
- కాంగ్రెస్ నాయకుడు రఘునాథ్ యాదవ్ కుక్కర్లు గా గుర్తింపు
- కుక్కర్లపై రఘునాథ్ యాదవ్ ఫోటోతో ముదిరించిన బాక్సులు




**శేరిలింగంపల్లివిశాల భారతి:** ఎన్నికలు దగ్గర పడటంతో నోటిఫికేషన్ వెలువడడమే తరువాయిగా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నాయకులు సిద్ధమయ్యారు.ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నాయకులు కొత్త పుంతలు తొక్కుతున్నారు. గచ్చిబౌలి పరిధిలోని గోపన్ పల్లిలో ఓటర్లకు పంచేందుకు సిద్ధం చేసి పెట్టుకున్న రైస్ కుక్కర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ రైస్ కుక్కర్ లు శేరిలింగంపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రఘునాథ్ యాదవ్ కి చెందినదిగా పోలీసులు గుర్తించారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.గచ్చిబౌలి పరిధిలోని గోపనపల్లిలో ఓ ఇంట్లో భారీ ఎత్తున ఓటర్లకు పంచేందుకు రైస్ కుక్కర్లను సిద్ధం చేసి పెట్టినట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు సదరు నివాసంపై దాడి చేసి 87 రైస్ కుక్కర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ రైస్ కుక్కర్ల బాక్సులపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు మారబోయిన రఘునాథ్ యాదవ్ ఫోటో ముద్రించి ఉండటం విశేషం. గోపంపల్లి తండా కి చెందిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు నాయక్, నరసింహలను అదుపులోకి తీసుకున్నారు.స్థానికంగా ఉన్న ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు ఓటర్లకు పంచేందుకు ఈ రైస్ కుక్కర్లను సిద్ధం చేసి పెట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ విషయమై కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు రైస్ కుక్కర్ల పంపిణీతో సంబంధం ఉన్న అందరిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనా స్థలానికి మాదాపూర్ ఏసిపి శ్రీనివాస్,గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ జేమ్స్ బాబులు పరిశీలించారు.ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు.

# ఆధ్యాత్మిక కేంద్రాలకు మహర్దశ

- రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ
- రూ. 50 కోట్లతో జహంగీర్ పీర్ దర్గాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
- రూ. 5 కోట్లతో గిరిజన గురుకుల పాఠశాలను ప్రారంభించిన మంత్రి.



**షాద్ నగర్,విశాలభారతి:** ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాధాన్యమిస్తున్నారని,ఎన్ని కోట్ల నిధులైనా వెచ్చించి అభివృద్ధి పనులు చేపడతారని తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు.సోమవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో కొత్తూరు మండలం హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో 50 కోట్ల రూపాయల ప్రభుత్వనిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా 5 కోట్ల రూపాయల నిధులతో గిరిజన గురుకుల పాఠశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వక్ఫ్ బోర్డు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హోం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాలుగేళ్ల క్రితం ఇచ్చిన దర్గా అభివృద్ధి హామీకి కొంచెం ఆలస్యమైనా అన్ని వర్గాల సంతృప్తితో పనులు ప్రారంభించబోతున్నామని అన్నారు. ముఖ్యంగా 50 కోట్ల రూపాయల నిధులతో 50 ఎకరాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దర్గాను ఎంతగానో విశ్వసిస్తారని అన్నారు. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల నుండి అన్ని వర్గాల ప్రజలు ఇక్కడ దర్శనం చేసుకుంటారని అన్నారు. జహంగీర్ పీర్ దర్గాలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థానికుల నుండి మొదట కొంత సమస్య ఏర్పడిందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చొరవతో వారితో మాట్లాడి ఎవరికీ ఏ నష్టం జరగకుండా పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చారని ఎమ్మెల్యే అంజయ్యను అభినందిస్తున్నట్టు చెప్పారు. దర్గాలో ముజావర్లకు కూడా పలు విషయాల్లో అన్యాయం జరగకుండా చర్యలు తీసుకున్నారని అన్నారు. ఎమ్మెల్యే అంజయ్య మంచి మనిషని అందరి సమస్యలు గుర్తిస్తారని అందరికీ అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా మంత్రి మహమూద్ అలీ అన్నారు. అదేవిధంగా 5 కోట్ల రూపాయలతో ప్రారంభించిన గిరిజన గురుకుల పాఠశాల భవన సమావేశంలో మాట్లాడుతూ విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. ఎన్ని నిధులైన విద్యాభివృద్ధి కోసం ఖర్చు చేస్తారని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పదవి బాధ్యతలు చేపట్టాక విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. విద్య లేకపోతే ఏ అభివృద్ధి లేదని అందుకే విద్యపై ప్రభుత్వం ధ్యాస పెట్టిందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి తొమ్మిది సంవత్సరాల్లో ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. దర్గా అభివృద్ధి కోసం సహకరించిన ప్రభుత్వ పెద్దలకు ఎమ్మెల్యే అంజయ్య స్థానికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తన చేతుల ద్వారా ప్రారంభించడం శంకుస్థాపనలు చేయడం ప్రజలకు సమస్యలు తీర్చడం ఎంత సంతోషం కలిగిస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు.ఈ కార్యక్రమాల్లో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, సర్పంచ్ అజయ్ నాయక్, జడ్పీటీసీ ఎమ్మెశ్రీలత, నాయకులు రాంబల్ నాయక్,మిట్టునాయక్,రాజ్యలక్ష్మి,స్థానిక మండల ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ముచ్చటగా మూడోసారి అంజన్న గెలుపు ఖాయం

**అంజన్న గెలుపు కోసం శ్రీశైలంలో బిఆర్ఎస్ నాయకుల ప్రత్యేక పూజలు.**

**షాద్ నగర్,విశాలభారతి:** వచ్చే ఎన్నికలలో ముచ్చటగా మూడోసారి షాద్ నగర్ ఎమ్మెల్యేగా అంజన్నదే విజయం ఖాయమని షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం కాకునూరు గ్రామ బిఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు.అంజయ్యయాదవ్ మళ్ళీ గెలవాలని కాకునూరు బిఆర్ఎస్ నాయకులు సీమల శ్రీనివాస్, కంచుకోట సత్యనారాయణ,టేకుల కోటేశ్వర్ ముదిరాజ్, ఆరె రాఘవేందర్ ముదిరాజ్,కావలి నరసింహులు శ్రీశైల పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజన్న గెలుపు కోసం కంకణ బద్ధులమై అహర్నిశలు యుద్ధ ప్రాతిపాదికన కృషి చేస్తామని అన్నారు. అంజన్న విజయం సాధించి షాద్ నగర్ నడిబొడ్డున బిఆర్ఎస్ విజయ పతాకం ఎగరవేసిన అనంతరం తిరిగి శ్రీశైలం పుణ్యక్షేత్రం చేరుకుని మల్లన్న స్వామికి మొక్కులు తీర్చుకుంటామన్నారు.



# ఘనంగా కాన్సిరాం 17వ వర్ధంతి

**ముషీరాబాద్,విశాలభారతి:** బహుజన సమాజ్ పార్టీ నిర్మాత కాన్సిరాం 17వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ మేరకు సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గం బోలాక్పూర్ లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి బీఎస్పీ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ఇన్చార్జి పోచగారి నరేందర్ హాజరై కాన్సిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి మాట్లాడారు. ఒక ఓటు ఒక నోటు అనే నినాదంతో ప్రజల దగ్గరికి వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేసిన గొప్ప వ్యక్తి కాన్సిరాం అని కొనియాడారు. కులాన్ని నిర్మూలిద్దాం బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడని తెలిపారు. అనంతరం ముషీరాబాద్ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బిఎస్పి పార్టీ కార్యాలయం కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి పిట్ల బాలరాజు, ఎల్ డి సామ్సంగ్, బండారి శ్రీనివాస్, చైతన్య సింగ్, పి వై పరమేశ్వర్, రహీం, భాస్కర్, రఘునాథ్ సింగ్, విశ్వ మహారాజ్, ప్రశాంత్ తదితరులు నివాళులర్పించి మాట్లాడారు.





# వివాదాస్పదమైన శిలాఫలకం

- **ఈ నెల 5న సొసైటీ నూతన భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన**
- **లక్ష్మాపూర్ పేరు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు**
- **సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**శామీర్ పేట,విశాలభారతి:** శామీర్ పేట రైతు సేవా సహకర సంఘం ఆధ్వర్యంలో మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ రెవిన్యూ పరిధిలోని 165 సర్వే నెంబరు (పాత రికార్డు ప్రకారం)లో సొసైటీ నూతన భవన నిర్మాణం కోసం ఈ నెల 5న మంత్రి మల్లారెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకం వివాదాస్పమైనది. తమ గ్రామ పరిదిలో సొసైటీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన శిలాఫలకంలో తమ గ్రామం పేరు లేకపోవడంతో గ్రామస్తులందరు ముక్త కంఠముతో ఖండించారు. వెంటనే శిలాఫలకంలో లక్ష్మాపూర్ గ్రామం పేరు చేర్చి నూతన శిలాఫలకం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. లేనిచో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. శిలాఫలకం పైన గ్రామ పేరు మర్చిపోవడం ఎంతవరకు సమంజసమని అధికారుల దృష్టికి తీసుకెళ్లారా లేదా సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోమని అడిగారా అని గ్రామ సర్పంచ్ సింగం ఆంజనేయులు, ఉప సర్పంచ్ కటికెల వైద్యనాథ్, స్థానిక ఎంపీటీసీ పారుపల్లి నాగరాజుని గ్రామస్తులు నిలదీశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ ్సింగం ఆంజనేయులు, ఉప సర్పంచ్ కటికెల వైధ్యనాథ్, స్థానిక ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తోట పరమేశ, యువ నాయకులు క్యాతం మధు క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండి జగన్నాథం, గ్రామ జె ఏ సి ఛైర్మెన్ సింగం భాగయ్య, నాయకులు ఎం సత్యనారాయణ, బందెల ప్రభాకర్, సింగం నర్సింగ్ రావు, చినలచ్చ శ్రీనివాస్ , ఉపేందర్ రావు, క్యాతం రవి, కటికేల కరుణాకర్, సింగం రాకేష్, బండి రవీందర్, పారుపల్లి ఎల్లం, బండి నవీన్, వట్టెం కరుణాకర్, షావుకారి, గౌటే శ్రీనివాస్, సాయి చారీ , యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభం

**మీడియా సెంటర్ డీఆర్వోతో ప్రారంభింపచేసిన కలెక్టర్ అమోయ్ కుమార్**

**మేడ్చల్, విశాలభారతి:** రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని జీ-36లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేకంగా మీడియా సెంటర్ను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. సోమవారం ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కలెక్టరేట్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ను జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియతో చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభింపచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ పాత్రికేయులు ఎన్నికల సమయంలో ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు ఎన్నికల సమాచారం తెలుసుకొనేందుకు అందుబాటులో ఉండేలా దీనిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలు బాధ్యతాయుతంగా, పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లాలో ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయాలి**

**మేడ్చల్, విశాలభారతి:** జిల్లా వ్యాప్తంగా శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఈ విషయంలో ఎన్నికల అధికారులు బాధ్యతాయుతంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. సోమవారం ఎన్నికల కోడ్ వెలువడిన నేపథ్యంలో కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ... సోమవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం అధికారులు వ్యవహరించాల్సి ఉంటుందని ఈ విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెస్ రెన్యూవల్స్ కోసం విద్యార్థుల రాస్తారోకో

**అనంతరం విద్యార్థుల అరెస్ట్**

**సికింద్రాబాద్, విశాలభారతి:** హాస్టల్ మెస్ బకాయిలు మరియు స్కాలర్షిప్ల కోసం సోమవారం పీజీ రెండవ సంవత్సరం విద్యార్థులు లేడీస్ హాస్టల్ ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. విద్యార్థులకు స్కాలర్షిప్ మంజూరు చేయబడలేదు, అయితే గ్రామీణ నేపథ్యం నుండి చాలా మంది విద్యార్థులు ఓయూలో ఉన్నత చదువులు చదివే మొదటి తరం ఉన్నందున విద్యార్థులకు చెల్లించాల్సిన భారం అయిన పూర్తి ఫీజు చెల్లించాలని అధికారులు మమ్మల్ని అడుగుతున్నారని, ఈ అధిక బకాయిలు తమ విద్యను ప్రభావితం చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి కి 3 వేల రూపాయల తో రెన్యువల్ ఇవ్వాలని, ఆలూమినాక్ ప్రకారం అన్ని నెలల స్కాలర్షిప్ విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చెయ్యాలని కోరారు. మైనారిటీ విద్యార్థుల స్కాలర్షిప్ సమస్య పరిష్కారం చేయాలని, NIQ విద్యార్థులకు రెగ్యులర్ విద్యార్థులాగ సమాన రుసుము తీసుకోవాలని, ట్యూషన్ ఫీజులు అన్ని కోర్సుల్లో చివర్లో కట్టించుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాస్తారోకో చేస్తున్న విద్యార్థులను ఓయూ పోలీసులు అరెస్ట్ చేసి ఓయూ పోలీసు స్టేషన్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో ఓయూ పీజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# అఖండ భారత్ కోసం పాటుపడుదాం



- **దేశవ్యాప్తంగా సేకరించిన మట్టితో స్మారక స్తూప నిర్మాణం.**
- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.**



**షాద్ నగర్,విశాలభారతి:** ఎంతోమంది అమర వీరుల ప్రాణత్యాగాలతో స్వాతంత్రం ఏర్పడి 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా, నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతి ఇంటి నుంచి పిడికెడు మట్టి సేకరించి ఢిల్లీలో అమరవీరుల స్మారక స్తూపం నిర్మించనున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం "నా భూమినా దేశం" కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ పట్టణం విజయ్ నగర్ కాలనీ లో ప్యాట అశోక్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు మట్టి సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అమరవీరులను స్మరించుకుంటూ వారి యొక్క చరిత్రను రాబోయే తరాలకు అందించాలనే ఉద్దేశంతో నరేంద్ర మోడీ ఈకార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు.మట్టి సేకరణ కార్యక్రమం అక్టోబర్ 29 న ఢిల్లీలో జరిగే అమృతవాటిక నిర్మాణంలో ఈ మట్టిని తీసుకెళ్లి 7500 చెట్లతో స్మృతివనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు.ప్రతి భారతీయుడికి గర్వంగా నిత్యం స్ఫూర్తి ప్రేరణ ఇచ్చేటువంటి గొప్ప నిర్మాణం కాబట్టి ఈ కార్యక్రమం లో అందరం భాగస్వాములమవుదామని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులు వంశీ కృష్ణ, మల్చలం మురళి, మఠం ఋషికేష్, జె.నర్సింహా, సుబ్రహ్మణ్యం, శ్యామ్ సుందర్, కాసోజు శివ, భీమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం,
10 అక్టోబర్ 2023
హైదరాబాద్

# మిషన్ భగీరథతో ఇంటింటికీ స్వచ్ఛ జలాలు




- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 6 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల రెండు భారీ రిజర్వాయర్ల ప్రారంభం
- చక్రపురి కాలనీలో నూతన 33/11కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి** మిషన్ భగీరథతో ఇంటింటికి స్వేచ్ఛ జలాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పీజేఆర్ కాలనీ, బీరంగూడ గుట్ట పైన 22 కోట్ల రూపాయల అంచనామయంతో నిర్మించిన మూడు రిజర్వాయర్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అనంతరం చక్రపురి కాలనీలో ఐదు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, బంధం కొమ్ము నుండి అమీన్పూర్ వరకు రహదారి విస్తరణలో భాగంగా నాలుగు కోట్ల 80 లక్షల రూపాయల హెచ్ఎండిఏ నిధులతో చెప్పడుతున్న విద్యుత్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. వాణి నగర్ కాలనీలో 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న యుజిడి మరియు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 24 కాలనీలలో ప్రతి ఇంటికి శుద్ధి చేసిన రక్షిత మంచినీరు అందించాలన్న లక్ష్యంతో 100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పది మిలియన్ లీటర్ల సామర్థ్యంతో 5 భారీ రిజర్వాయర్లు నిర్మించడం జరిగిందని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా 43,791 కోట్ల రూపాయల బడ్జెట్ తో ఒక లక్ష 30 వేల కిలోమీటర్ల పైపులైన్ సామర్థ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ మహత్తర పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న కాలనీలలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించాలని లక్ష్యంతో చక్రపురి కాలనీలో ఐదు కోట్ల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించామని తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే సుమారు 20 కాలనీలకు పైగా ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, విద్యుత్ శాఖ డిఈ రమేష్ చంద్ర, హెచ్ఎండబ్లుఎస్ సిజిఎం శ్రీధర్, జిఎం నారాయణ, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ముఖ్యమంత్రిని సాధించడమే కాన్సిరాం కు నిజమైన నివాళి

**బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రొ. గాలి వినోద్ కుమార్**

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణలోనూ 52% ఉన్న బీసీలు ఇంతవరకు ముఖ్యమంత్రి పదవి పొందలేదని 2023లో బీసీని ముఖ్యమంత్రి చేయడమే కాన్షీరామ్ కు మనమందించే నిజమైన నివాళి అని తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రొ. గాలి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో మాన్యశ్రీ కాన్షిరాం 17వ వర్ధంతి సందర్భంగా ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ తెలంగాణ హైకోర్టు న్యాయవాది పోలేపాక చంద్రకళ, ఓయూ ఉర్దూ పరిశోధక విద్యార్థి డాక్టర్ రఫీ తదితరులతో కలిసి కాన్సిరాం చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్ని పార్టీలు బీసీలకు ముఖ్యమంత్రితో పాటు కనీసం 40 సీట్లు ఇవ్వాలని అందులో 20 సీట్లు మహిళలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి కో కన్వీనర్ ప్రొ. అన్వర్ ఖాన్ మాట్లాడుతూ. ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా అన్ని రంగాల్లో దక్కాలని కన్షీరామ్ కోరుకున్నారని ఆయన ఆశయం తెలంగాణలో ని నెరవేరాలంటే సామాజిక న్యాయం పునాదిగా అన్ని రాజకీయ పార్టీలు అన్ని రంగాల్లో వారి జనాభా ఆధారంగా అవకాశాలు కల్పించాలని కోరారు. కోకన్వీనర్ పోలేపాక చంద్రకళ మాట్లాడుతూ. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో సమాన అవకాశాలు రావాలని ముఖ్యంగా రాజకీయ రంగంలో దాన్ని సాధించడమే కాన్సిరాం మాయావతిని ముఖ్యమంత్రి చేయడం ద్వారా నిరూపించారని ఆయన స్ఫూర్తితో మహిళలు రాజకీయ రంగంలో రాణించాలని ఆమె పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు డాక్టర్ రఫీ డాక్టర్ శివ పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాద బాధితులకు నష్టపరిహారం అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో విద్యుత్తు ప్రమాదాలలో పశు సంపదను కోల్పోయిన రైతులకు, మృతి చెందిన బాలుడి కుటుంబానికి విద్యుత్ శాఖ నుండి మంజూరైన నష్టపరిహారం చెక్కులను సోమవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బాధితులకు పంపిణీ చేశారు. జిన్నారం, గుమ్మడిదల, పటాన్ చెరు మండలాల పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించిన 13 బర్రెలు విద్యుత్ ప్రమాదంలో మరణించగా, ఒక్కో బర్రెకు 40 వేల రూపాయల చొప్పున ఐదు లక్షల 20వేల రూపాయల విలువైన పరిహారాన్ని అందించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన రిషి అనే బాలుడి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల నష్ట ప్రహరిహారాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల జెడ్పిటిసి కుమార్ గౌడ్, విద్యుత్ శాఖ డీఈ రమేష్ చంద్ర, ఏడి దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మురళి, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.



# గీతంలో మార్చ్ ఫర్ మెంటల్ హెల్త్



**పటాన్చెరువిశాలభారతి:** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'మార్క్ ఫర్ మెంటల్ హెల్త్'ని నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గేష్ నందినీ నేతృత్వంలోని ఈ మార్చ్, జ్ఞానాన్ని మెరుగుపరచడం, అవగాహన పెంపొందించడం, మానసిక ఆరోగ్యాన్ని విశ్వవ్యాప్త మానవ హక్కుగా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. మానసిక ఆరోగ్య సమస్యలపై ప్రపంచ అవగాహన పెంచడానికి 1992 నుంచి ప్రతియేటా అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 'మానసిక ఆరోగ్యం సార్వత్రిక మానవ హక్కు' అనే ఇతివృత్తంతో వ్యక్తులు, సంఘాలు ఏకం కావడానికి, ప్రజలందరికీ మానసిక ఆరోగ్యం అత్యున్నత ప్రమాణంగా పేర్కొనడానికి ఇదో అవకాశంగా ఉపయోగపడుతుంది. జీఎస్ హెచ్ఎస్ అండర్పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు గీతం ప్రాంగణం చుట్టూ మార్చ్ నిర్వహించారు. మానసిక ఆరోగ్యం గురించి అవగాహనను వ్యాప్తిచేయడం, మానసిక ఆరోగ్య ప్రమాదాల నుంచి వ్యక్తులను రక్షించడంపై దృష్టి సారించారు. మానవ శ్రేయస్సుకు మంచి మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమైనదిగా డాక్టర్ దుర్గేష్ నందినీ అభివర్ణించారు. దురదృష్టవశాత్తు, విశ్వవ్యాప్తంగా ఎనిమిది మంది వ్యక్తులలో ఒకరు మానసిక ఆరోగ్య పరిస్థితులలో జీవిస్తున్నారని, అది వారి శారీరక ఆరోగ్యం, శ్రేయస్సు, ఇతరులతో అనుబంధం, జీవనోపాధిపై ప్రభావం చూపుతోందని విచారం వెలిబుచ్చారు. ఇతర అధ్యాపకులు డాక్టర్ రితుమ ఓరుగంటి, డాక్టర్ నవ్య, డాక్టర్ శ్రేయ, డాక్టర్ శ్రీస్నిగ్ధ దిట్టకని పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎవరూ సంతోషంగా లేరు



- బిజెపి సీనియర్ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి.
- మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు సంఘీభావం.

**షాద్ నగర్,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు,నిరుద్యోగులు,రైతులు ఇలా ఎవరు సంతోషంగా లేరని బిజెపి సీనియర్ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు మధ్యాన్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మెవద్దకు బీజేపీ నాయకులతో కలిసి వచ్చిన ఆయన వారికి సంఘీభావం తెలిపాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేస్తున్నారన్నారు.ఈ ప్రభుత్వంపై ఎవరూ సంతృప్తిగా లేరని, వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ ను ఇంటికి పంపడం ఖాయమని బీజేపీ అధికారంలోకి వచ్చేది తథ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి కేశంపేట మండల అధ్యక్షులు పసుల నర్సింహా యాదవ్, యువమోర్చ రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ, దళిత మోర్చా జిల్లా నాయకులు వెంకనోళ్ల వెంకటేష్, బిజెపి మండల నాయకులు కరెడ్ల నరేందర్ రెడ్డి, యువమోర్చ నాయకులు కుమ్మరి మహేష్, అంతిగారి నరేష్, సంగెం శ్రీను పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
05
మంగళవారం,
10 అక్టోబర్ 2023
హైదరాబాద్




## విద్యార్థుల నేస్తం,అజాత శత్రువు.. ప్రో.గాలి.అరుణ్ కుమార్

**సంస్మరణ సభలో పలువురు వక్తలు**

**సికింద్రాబాద్, విశాలభారతి:** ప్రో.అరుణ్ కుమార్ విద్యార్థుల నేస్తం అజాత శత్రువు అని,పలువురు ప్రొపెసర్స్ అన్నారు.ఓయూ చరిత్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల పొలిటికల్ సైన్సు సెమినార్ హాల్లో ఇటీవలే మృతి చెందిన మాజీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, ఔట ప్రధాన కార్యదర్శి ప్రో.గాలి.అరుణ్ కుమార్ సంస్మరణ సభలో పలువురు అధ్యాపకులు ఆయనతో వారికి ఉన్న సంబంధలు నెమరవేసుకున్నారు. విద్యార్థులతో సన్నిహితులు ఉంటూ తరగతి విద్యాతో పాటుగా అనేక రాజకీయ సామాజిక అంశాలపై పట్టు ఉన్న గొప్ప అధ్యాపకులు అని నమ్ముకున్న సిద్ధంతం కోసం చివరి వరకు కట్టుబడి ఉండి, ఖమ్మం,జిల్లాల్లో రైతుల కోసం భస్మతి రైస్ మిల్ ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలో భస్మతి వ్యవసాయాన్ని ప్రోత్సహించిన రైతునేస్తం అని కొనియాడారు. పలువురు ఆయనతో ఉన్న సంబంధం స్మరించు కొని కన్నింటి పర్యానంత చెందారు. అయిన మృతి చరిత్ర శాఖకు ఓయూకు తీరని లోటు అని ఆయన మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ఓయూ చరిత్ర శాఖ హెడ్ ప్రో. లావణ్య అధ్యక్షత వహించగా సోషల్ సైన్స్ డీన్ ప్రో.అర్జున్ రావు కుతాడి, వివిధ విభాగాల అధ్యాపకులు ప్రో.సుదర్శన్ రెడ్డి, ప్రో.రామకృష్ణ, ప్రో. యాదవ రాజు,ప్రో.కరుణాకర్,ప్రో.ముత్తయ్య, ప్రో.వెంకట్ రెడ్డి,డా.రమేష్, ప్రో.చంద్రు నాయక్,ప్రో.పి.అరుణ , ప్రో.అంజయ్య,ప్రో.అంజిరెడ్డి, చరిత్ర శాఖ అధ్యాపకులు, పీహెచ్డీ ,పీజీ విద్యార్థులు, ఉద్యోగులు డా.సత్యం,డా.విరేశం, నాయుడు ,తలారి.శ్రీనివాసరావు, బండి శ్రీను, పాల్గొన్నారు. ప్రో.అరుణ్ కుమార్ తో తమకు ఉన్న అనుబంధాలు గుర్తు చేసుకున్నారు.





## వడ్డెరల సంక్షేమానికి పెద్దపీట

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన**

**పటాన్ చెరు విశాలభారతి :** సీఎం కేసీఆర్ కృషితోనే వెనకబడిన వర్గాలకు ఆత్మ గౌరవ భవనాలు సాధ్యం కావడంతో పాటు, కనుమరుగవుతున్న కులాలకు జీవం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో వడ్డెర కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మంజీర నగర్ లో ఏర్పాటు చేసిన వడ్డెర సంగం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వడ్డెరల సంక్షేమానికి ఎల్లప్పుడు అండగా ఉంటున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వడ్డెరలకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఆయా అవార్డుల కౌన్సిలర్ మల్లేష్, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు గూడెం నరసింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యూసుఫ్, చంద్రశేఖర్, ఉపేందర్ రెడ్డి, జగదీష్, బాలరాజు, దాసు, కాలప్ప, వడ్డెర సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- **మౌలిక వసతులు కల్పనే ధ్యేయం**
- **ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ**

**శేరిలింగంపల్లివిశాల భారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అందులో భాగంగా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు పెద్దపీట వేస్తున్నామన్నారు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ. హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని ఈర్ల చెరువు సుందరికరణ,సంరక్షణ, అభివృద్ధి పనులలో భాగంగా రూ. 7.73 కోట్లతో నూతనంగా చేపడుతున్న చెరువులో మురుగు నీరు కలవకుండా చేపడుతున్న మురుగు నీటి మళ్లింపు కాల్వ,బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులకు, కార్పొరేటర్లు పూజిత, జగదీశ్వర్ గౌడ్,ఇరిగేషన్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజి వ్యవస్థ మళ్లింపు,వైశాలి నగర్ నుండి ఈర్ల చెరువు అలుగు వరకు డ్రైనేజి వ్యవస్థ మళ్లింపు కాల్వ నిర్మాణం పనులకు వేగం పెంచాలని,పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో



ఎక్కడా రాజీ పడకూడదని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. చుట్టుపక్కల కాలనీల నుండి వచ్చే మురుగు నీరు చెరువులో కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,ప్రజలకు, చెరువు చుట్టుపక్కల నివసిస్తున్న కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలన్నారు.మురుగు నీటి కాల్వ పై స్లాబ్ లు వేయాలని, ప్రజల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని పనులు వేగవంతం చేయాలని,పనులు నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని పేర్కొన్నారు. మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణ, అలుగు మరమ్మత్తులు,చెరువు కట్ట బలోపేతం,పునరుద్దరణ పనులు,వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపట్టి చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణ,సుందరికరణ పనులు చేపడుతున్నామన్నారు .ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు డీఈ నళిని,ఏఈ పావని,మాజీ కౌన్సిలర్లు,మాజీ కార్పొరేటర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు,పాల్గొన్నారు.



## 9వేల కోట్ల అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించాలి

- **ఎమ్మెల్యే గాంధీకి మొవ్వా సత్యనారాయణ సవాల్**
- **ప్రజా ఆశీర్వాద యాత్రలో మొవ్వ సత్యనారాయణ**

**శేరిలింగంపల్లివిశాల భారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే 9వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని చెబుతున్న ఎక్కడ ఇలాంటి అభివృద్ధి నియోజకవర్గంలో జరగలేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మువ్వా సత్యనారాయణ విమర్శించారు.సోమవారం ప్రజా ఆశీర్వాద యాత్రలో

మొవ్వా సత్యనారాయణ, సురభి రవీందర్ రావు ఆధ్వర్యంలో హఫీజ్పేట్ డివిజన్ గంగారం ఆంజనేయ స్వామి దేవాలయం నుండి హుడా కాలనీ,శాంతి నగర్ మీదగా ప్రజా ఆశీర్వాద పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రలో భాగంగా ఇంటింటికి తిరిగుతూ,ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పాదయాత్రలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని స్థానికులు హామీ ఇస్తున్నారు.ఈ సందర్భంగా మొవ్వా సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చెబుతున్న 9 వేల కోట్ల అభివృద్ధి ఇదేనా? ఎక్కడచుసిన అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ వలన ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రజా ప్రతినిధులకు కనపడటం లేదా అని ప్రశ్నించారు.హఫీజ్పేట్ డివిజన్ లో అడుగడుగునా సమస్యలు ఉన్నాయని,బీఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రానున్న ఎన్నికల్లో బీజేపీకి అవకాశం కలిపించాలని,శేరిలింగంపల్లిలో కమలం వికసించిన వెంటనే మీ అన్ని సమస్యలకి శాశ్వత పరిష్కారం కొరకు కృషి చేస్తానని స్థానికులకు భరోసా కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,హఫీజ్పేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్, ఆళ్ళ వర ప్రసాద్,రవి గౌడ్, బాబు రెడ్డి,చలపతి, కృష్ణంరాజు,శ్రీకాంత్,జగన్ గౌడ్, నరేందర్ రెడ్డి,చిట్టా రెడ్డి ప్రసాద్, రమణయ్య,భూపాల్ రెడ్డి,కె నర్సింహా రెడ్డి,కెవి సుబ్బారావు, కుమార చారీ,పృథ్వి గౌడ్,శోభ దూబే,అరుణ కుమారి కార్యకర్తలు,పార్టీ అభిమానులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పుష్ప నగేష్

**పటాన్ చెరువిశాలభారతి :** రామచంద్రపురం డివిషన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో సుమారు 40 లక్షల సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ సోమవారం శంకుస్థాపన చేశారు. కాకతీయ నగర్ పార్క్ ముందు భాగంలో గత అనేక రోజుల నుంచి నీరు రోడ్ల పైన నిలిచి ఇబ్బంది పడుతున్నట్టు బస్తి దర్శన్ పర్యటనలో కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కార్పొరేటర్ పుష్ప నగేష్ నిధులు మంజూరు చేయించినందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. అందరి



సహకారంతో డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ ప్రభు, కాలనీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేంద్ర బాబు, సంజీవ రెడ్డి, జిలాని, ప్రతాప్ రెడ్డి, సలాం, శంకర్ నాయక్, సీఎం మల్లేష్, రాములు, ఉమామహేశ్వర్, వెంకట్ రావు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
06
మంగళవారం,
10 అక్టోబర్ 2023
హైదరాబాద్





# ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేదా..?

- రక్షించే వారే నిర్లక్ష్యం వహిస్తే ఎలా
- స్పందించని బిఎస్ఎన్ఎల్ అధికారులు
- స్థానికుల నిలదీత..!

**శేరిలింగంపల్లివిశాల భారతి:** ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండా పోతుంది.అసలే కష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ ఎన్ ఎల్ ఆస్తులు క్రమంగా అన్యాక్రాంతం అవుతున్నాయి.ప్రైవేట్ టెలికాం కంపెనీల పోటీని తట్టుకోలేక కునారిల్లుతున్న బీఎస్ ఎన్ ఎల్ లో సొంత ఉద్యోగుల నిర్లక్ష్యం,వారి అసమర్థత కారణంగా ఆస్తులు చోరీకి గురవుతున్నాయి. అయినా సిబ్బంది మాత్రం అన్నీ తెలిసి కాసుల కోసం కక్కుర్తి పడి బీఎస్ ఎన్ ఎల్ ఆస్తులు చోరీకి గురవుతున్నా పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు.తాజా ఘటనే అందుకు నిలువెత్తు నిదర్శనం. గంగారం ఆర్ ఎస్ బ్రదర్ వెనకాల ఉన్న శ్రీరాం నగర్ కాలనీలో జీహెచ్ఎంసీ అధికారులు ఇటీవల రోడ్డు వేశారు.దీంతో అదే కాలనీకి చెందిన ఓ వ్యక్తి రోడ్డులో ఇబ్బందిగా ఉన్న బీఎస్ ఎన్ ఎల్ టెలిఫోన్ స్థంభాన్ని తొలగించి, ఆ పక్కనే తిరిగి మళ్లీ పాతించారు. అయితే ఈ విషయంపై ఎదురింటి వారు అభ్యంతరం వ్యక్తం చేస్తూ మా ఇంటి గేటుకు ఎదురుగా ఉందని, వీధి పోటు అంటూ ఆ స్థంభాన్ని మధ్యలోకి కోసేసి ఇంట్లో దాచుకున్నారు. దీనిపై స్థానికులు పోలీసులకు, బీఎస్ ఎన్ ఎల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులతో స్థంభాన్ని తొలగించిన వారు గొడవ పడి పోలీసుల విధులకు ఆటంకం కలిగించారు.

**బీఎస్ ఎన్ ఎల్ అధికారి అత్యుత్సాహం**

బీఎస్ ఎన్ ఎల్ స్థంభం కోసేసి ఇంట్లో దాచుకున్న విషయంపై బీఎస్ ఎన్ ఎల్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి, చందానగర్ జేఏఓ అరవింద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, అవును స్థంభం తొలగిస్తే మేమేం చేస్తాం. పోతేపోనీ, దానికి కూడా ఆఫీసుకు వచ్చి ఫిర్యాదు చేయాలా అంటూ ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజీఎం బాబురావును ఫోనులో సంప్రదించగా ఏదైనా ఉంటే చెప్పండి ఖర్చులకు ఇప్పిస్తా,పోతే పోయింది లే అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో పాటు ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన వారికి డబ్బులు ఇప్పిస్తానంటూ బేరాలకు దిగడం కొసమెరుపు. సొంత ఆస్తులను పరిరక్షించుకోండి అంటూ ఫిర్యాదు చేస్తే డబ్బులతో కొనేసేందుకు బేరాలకు దిగడం బాబురావుకే చెల్లింది.దీనిపై బీఎస్ ఎన్ ఎల్ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# వాల్ పెయింటింగ్స్, వాల్ పోస్టర్స్, ఫ్లెక్సీలను తొలగించిన మున్సిపల్ సిబ్బంది

**జిన్నారం, విశాల భారతి:** ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం నాడు శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ తన సిబ్బందితో వాల్ పెయింటింగ్స్ రంగులతో వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తమ సిబ్బందితో తొలగించారు.



# 'వేగంగా అభివృద్ధి పనులు'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు తనవంతు సహకారం అందిస్తున్నానని చైర్ పర్సన్ మల్రెడ్డి అనురాధ రాంరెడ్డి అన్నారు. పురపాలిక కమ్మగూడ 22వ వార్డులో రూ. 1.12 కోట్ల అభివృద్ధి పనులకు స్థానిక కౌన్సిలర్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్యతో కలిసి అనురాధ రాంరెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా అనురాధ రాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి కాలనీ మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా నిధులను అందిస్తున్నామని అన్నారు. ప్రగతి నగర్ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు, న్యూ ప్రగతి నగర్ కాలనీలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు, ఏపీఏటి కాలనీలో రూ.6 లక్షలతో సీసీ రోడ్డు,నవ భారత్ కాలనీలో రూ.22.50 లక్షలతో సీసీ రోడ్డు, రూ.7.50లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రాజ్ రంజిత్ కాలనీలో రూ. 10లక్షలతో బీటి రోడ్డు, రూ.8.75 లక్షలతో పార్కు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ కాలనీలో రూ.20లక్షలతో సీసీ రోడ్డు, లక్ష్మి నగర్ కాలనీలో రూ.16లక్షలతో సీసీ రోడ్డు పనులను చేపట్టడానికి శంకుస్థాపన చేశామని ఆమె తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని నిధులతో మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామణి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీ వాసులు పాల్గొన్నారు





# 'తుర్కయంజాల్ మున్సిపల్ సమావేశం రసాభాస'

- 'చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్‌పై తీవ్ర ఆరోపణలు'
- 'అధికార, విపక్ష సభ్యుల బూతుపురాణం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపల్ పాలకమండలి సమావేశం తీవ్ర రసాభాసగా మారింది. తమకు ఎలాంటి ఎజెండా, సమాచారం ఇవ్వకుండా కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నారంటూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశాన్ని అడ్డుకున్నారు. చైర్ పర్సన్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. సమావేశాన్ని ముగిస్తున్నట్లు చైర్ పర్సన్ ప్రకటించారు. అనంతరం బీఆర్ఎస్ కౌన్సిలర్లు మీడియాతో మాట్లాడుతూ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్ పర్సన్ హరితాధన్‌రాజ్‌గౌడ్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేవలం కాంగ్రెస్ సభ్యుల వార్డులకు నిధులు కేటాయించుకోవాలన్న దురుద్దేశంతో సమావేశం నిర్వహించేందుకు యత్నించారని ఆరోపించారు. కోరం లేకుండానే తీర్మానాలను ఎలా ఆమోదించుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం నిర్వహిస్తున్నట్లు కనీసం మున్సిపల్ కమిషనర్‌కు తెలియకపోవడం దారుణమన్నారు. చైర్ పర్సనే ఎజెండా చదవడం, మినిట్స్ బుక్ రాయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. సమావేశం నుంచి వెళ్లిపోతూ చైర్ పర్సన్ మినిట్స్ బుక్ ఎత్తుకెళ్లిపోయారని బీఆర్ఎస్ సభ్యులు మండిపడ్డారు. ఇదే విషయంలో కలెక్టర్‌కు బీఆర్ఎస్ సభ్యులు ఫిర్యాదు చేశారు.

**'అధికార, విపక్ష సభ్యుల బూతుపురాణం'**

మున్సిపల్ సమావేశాన్ని బీఆర్ఎస్ సభ్యులు అడ్డుకోవడంతో తీవ్ర గందరగోళం ఏర్పడింది. సమావేశాన్ని వాయిదా వేసి చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి సభ నుంచి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో చైర్ పర్సన్ బయటకు వెళ్లకుండా బీఆర్ఎస్ సభ్యులు డోర్‌కు అడ్డంగా బైఠాయించారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ఒకరిపై ఒకరు అసభ్య పదజాలంతో బూతుపురాణం ఎత్తుకున్నారు. చూసుకుందామంటే చూసుకుందామని సవాళ్లు విసురుకున్నారు. మీరు అధికారంలో ఉండేది రెండు నెలలే అని బీఆర్ఎస్ సభ్యులపై కాంగ్రెస్ కౌన్సిలర్లు ఎగబడ్డారు. మున్సిపాలిటీలో రాబోయేది మేమే అంటూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రతిస్పందించారు. అధికార, విపక్ష సభ్యులు బూతుపురాణం లంఘించుకోవడంతో అక్కడున్నవారంతా ముక్కునవేలేసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో సమస్యలను పక్కనబెట్టి సొంత ప్రయోజనాల కోసం కౌన్సిలర్లు పాకులాడుతున్నారని సీపీఎం, బీజేపీ నేతలు విమర్శలు గుప్పించారు.

# విద్యుత్ కోతలతో ఎండుతున్న పంటలు

**ఇబ్బందులు పడుతున్నామంటున్న రైతులు.**



**షాద్ నగర్,విశాలభారతి:** అప్రకటిత విద్యుత్ కోతలు, నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అసలే వర్షాలు సరిగా పడక మొక్కజొన్న పంటలు పూర్తిగా ఎండిపోయాయని, కనీసం వరి పంటనైనా పందించుకుందామని నాటితే విద్యుత్ కోతలతో అదికూడా ఎండిపోయి తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని లింగంధన గ్రామానికి చెందిన రైతు మధుసూధన్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశాడు. పొలం కౌలుకు తీసుకొని పంట సాగుచేస్తే విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోతున్నాయని, ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న సమస్య పరిష్కారం అవుతుంది అంటున్నారే కాని పరిష్కరించడం లేదని వాపోయాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారంకు చొరవ చూపాలన్నారు. అదేవిధంగా గ్రామానికి మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం సొంత నిధులతో 2018లో పైపులైను వేసామని అందుకు సంబంధించిన బిల్లులు రావాల్సివుందని ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ దృష్టికి తీసుకువెళుతున్న ఇప్పుడు అప్పుడు అంటున్నారు కాని బిల్లులు మాత్రం రావడం లేదన్నారు. అప్పుచేసి పనిచేసామని బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.




# నిఘా నేత్రాల నీడలో కాలనీలు

- సీసీ కెమెరాల ద్వారా నేరాలు కంట్రోల్
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

**విశాల భారతి, సిటీబ్యూరో:** సీసీ కెమెరాల నిఘా ద్వారా రాచకొండ పరిధిలో నేరశాతం తగ్గుముఖం పట్టిందని రాచకొండ కమిషనర్ డీఎస్‌చౌహాన్ పేర్కొన్నారు. సోమవారం కర్మన్ ఘాట్ లోని క్రాంతి గ్రౌండ్ లో జరిగిన 'ఎల్బీనగర్ నియోజకవర్గంలో 104 కాలనీల్లో కొత్తగా ఏర్పాటు చేసిన 1080 సీసీటీవీల ఆవిష్కరణ' కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటులో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని, నగర పరిధిలోని ప్రతి వీధి సీసీటీవీ నిఘానేత్రంలోకి వచ్చిందని అందువల్లే నేరస్తులు నేరాలు చేయడానికి భయపడుతున్నారని కమిషనర్ పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా వాహన ప్రమాదాలు, ఇండ్లలో జరిగే దోపిడీలు, వాహన చోరీలు, చైన్ స్నాచింగ్‌లాంటి పలు రకాల నేరాలు చాలావరకు తగ్గుముఖం పట్టాయని కమిషనర్ తెలిపారు. ఏదైనా నేరం జరిగితే కేవలం 24 గంటల్లోనే నేరస్తులను పట్టుకునే విధంగా సోమవారం తెలంగాణ పోలీస్ వ్యవస్థ రూపొందడడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో ఉందని కమిషనర్ పేర్కొన్నారు. తమ కాలనీలో, తమ ఇంటి ఆవరణలో కమ్యూనిటీ సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్లేశ్, ఎమ్మెల్సీ దయానంద్, ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ, అడిషనల్‌డీసీపీ, ఎల్బీనగర్‌ఏసీపీ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**చౌటుప్పల్, విశాల భారతి:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 14 వ వార్డులో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారని 14వ వార్డు కౌన్సిలర్ సందగల విజయ సతీష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిలర్ ఆలే నాగరాజు, నాయకులు షాది ఖానా చైర్మన్ ఎండి ఖలీల్, విరమల్ల యాదయ్య, మరియు స్థానికులు పాల్గొన్నారు.





# కాలనీల్లో పర్యటించిన కాంగ్రెస్ నేత కాట

- సాయిబాబా, గణపతి ఆలయాల్లో పూజలు
- సాయి కాలనీ, సాయి భగవాన్ కాలనీ, సాయి కృప కాలనీ, ఐటి డబ్ల్యూ సిగ్నోడ్ కాలనీవాసులతో సమావేశాలు

**పటాన్ చెరువిశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల్లో పర్యటించారు. సాయి కాలనీలోని సాయిబాబా దేవాలయం, ఐటిడబ్ల్యూ సిగ్నోడ్ కాలనీలో గణపతి దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం సాయి కాలనీ, సాయి భగవాన్ కాలనీ, సాయి కృప కాలనీ, ఐటి డబ్ల్యూ సిగ్నోడ్ కాలనీలలో పర్యటించి, కాలనీ వాసులతో సమావేశమైయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, కౌన్సిలర్స్ మున్నా, అనిరుధ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీలు రమేష్ యాదవ్, ఎండి సలీమ్, నాయకులు రవీందర్, ప్రకాష్, సత్యనారాయణ, మురళి, విజయ్, ఈశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్, భిక్షపతి, సతీష్, మల్లేష్, చుక్క రెడ్డి, అప్పారావు, బి.శ్రీనివాస్, ఎల్లయ్య, సురేష్, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాట ఇస్తే నిలబెట్టుకుంటుంది

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్
- గడప గడప కు రఘున్న కార్యక్రమంలో ఆరు సంక్షేమ పథకాల ప్రచారం
- ఆరు గ్యారెంటీలే అస్త్రాలుగా ప్రచారం



**శేరిలింగంపల్లివిశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఖచ్చితంగా నిలబెట్టుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి మాట నిలబెట్టుకుంటామన్నారు.సోమవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ,లక్ష్మి నగర్,ఓంకార్ నగర్ బస్తీ లల్లో గడప గడప కు రఘున్న కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూరా.. కాంగ్రెస్ సైనికుడా... సమయం అసన్నమైంది..విజయమో వీర స్వర్గమో తెల్చుకుందాం.. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు ఒక్క చాన్స్ ఇద్దాం హస్తం గుర్తుకే ఓటేద్దాం.! అని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించే వాళ్లను ప్రజలు కూడా విస్మరించాలన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఇంటికో ఉద్యోగం నీళ్లు,నిధులు, నియామకాలంటూ గొప్పలు చెప్పిన నాయకులు ఇప్పుడు అదే మాటను ఎన్నికల సమయంలో ఓట్లు అడిగేటప్పుడు చెప్పాలన్నారు. ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు..? ఎన్ని ఇండ్లకు నీళ్లు,నిధులు,నియామకాలు ఇచ్చారో,దళిత బంధు,డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నియోజకవర్గంలో ప్రజలకు ఎన్నిచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలు ఈ ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులను, ప్రజాప్రతినిధులను ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.డివిజన్, కాలనీ,బస్తీ లల్లో ఏ మొహం పెట్టుకుని వస్తారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులను మాత్రం ఎక్కడా వేసిన గొంగళి అక్కడే అన్నట్టు చేశారని,అధికార పార్టీ నేతలకు దమ్ముంటే నియోజకవర్గంలో గత ఎన్నికలప్పుడు ప్రకటించిన పనులు ఎందుకు చేయలేదని విమర్శించారు.పార్టీ కోసం... నాకోసం ఈ రెండు నెలలు కష్టపడి పనిచేయాలని ఏ ఇబ్బందులు వచ్చినా నేను మీకు అండదండగా ఉంటానన్నారు.నియోజకవర్గం, డివిజన్,కాలనీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను మరిచిన ఎమ్మెల్యే రేగా కాంతారావు

- ఎంతో కాలంగా అంబేడ్కర్ భవన్ కోసం నిరీక్షణ
- మాదిగ జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వరరావు

**అశ్వాపురం, విశాల భారతి :** ఎన్నో ఏళ్లుగా అణగారిన వర్గాలైన దళితులు ప్రభుత్వ పెద్దల చేతుల్లో మోసపోతూ ఉన్నారని మాదిగ జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వరరావు అన్నారు సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇలాంటి సంఘటనకు నిదర్శనమే అశ్వాపురం మండలంలో తాజాగా వెలుగు చూడటం బాధాకరం, ఒకటి కాదు రెండు కాదు సుమారు పదిహేను ఏళ్ళ కాలంగా అశ్వాపురం మండల కేంద్రంలో అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం దళిత సంఘాల నాయకులు కలవని ప్రజా ప్రతినిధులను కానీ, అధికారులను కానీ లేరు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు దృష్టికి కమ్యూనిటీ హాల్ విషయాన్ని ఎన్నో మార్లు తీసుకెళ్లిన సంఘటనలు జరిగాయని వారు అన్నారు. కానీ ఎన్నికల స్టంట్ లో బాగంగా దళితులకు దళిత బందు అంటూ ఆశలు ఎరచూపి అసలైన అర్హులైన పేద దళితులకు ఈ ప్రభుత్వం మొండి చెయ్యి చూపించింది అన్నారు. అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో కూడా అదే వైఖరి అవలంబించడం అత్యంత బాధాకరం వారు వాపోయారు. అశ్వాపురం మండల కేంద్రంగా ఎంతో కాలం నుంచి అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం దళిత సంఘాల నాయుకులు ప్రజా ప్రతినిధులను అనేక సార్లు కలిసి వినతిపత్రాలు ఇచ్చి మొర పెట్టుకోగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు స్వయంగా అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్పష్టమైన హామీలు గతంలో ఇచ్చారు. ప్రభుత్వ స్థాయిలో ఉండే పెద్ద ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారు అనుకున్నాం కానీ ఇచ్చిన మాట తప్పుతారని మేము ఎప్పుడూ ఆలోచన చేయలేదన్నారు. తాజాగా అశ్వాపురం మండల కేంద్రంలో సోమవారం గిరిజన భవన్, విశ్వబ్రాహ్మణ భవన్, యాదవుల భవన్ ల నిర్మాణానికి శంఖుస్థాపనలు చేయడం హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ, దళితుల కోసం అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని విస్మరించడం సాక్షాత్తు అంబేడ్కర్ ను అవమానించినట్లుగానే కనపడుతుందన్నారు. మండల కేంద్రంలో అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఆవశ్యకత గురించి ప్రజా ప్రతినిధులుగా ప్రభుత్వ పెద్దలకు తెలియనిది కాదు కానీ ఇలాంటి వైఖరి దళిత సమాజాన్ని అవమాన పరిచే విధంగా ఉండటం చాలా బాధాకరం అని వారు తెలిపారు. అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ అనేది అందరి దళిత కుటుంబాలకు ఉపయోగపడే భవనం అయినప్పటికీ కొందరు దళితులు కూడా అధికార పార్టీలో మోసపూరిత మాటలకు ప్రశ్నించలేని పరిస్తితి నేడు దాపరించడం మరింత దారుణం అన్నారు. అలాగే అశ్వాపురం మండలం నుండి అధికార పార్టీలో ఎస్సీ సెల్ నియోజక వర్గ అధ్యక్షులు ఉన్నప్పటికీ కూడా వారి మాట కూడా చెల్లుబాటు కాకుండా చేస్తున్నారని ఇప్పటికైనా మండలంలో ఉన్నటువంటి దళితులు అందరూ ఏకమై అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ముందుకు రావాలని వారు కోరారు.

